వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 23 జూన్ 2023

# పేదల సేవే పరమార్థం : ఎస్ఇ రమణ

రైల్వేకోడూరు రూరల్, జూన్ 22 ప్రభాతవార్త



నిరుపేదలకు బట్టలు పంపిణీ చేస్తున్న విద్యుత్తు ఉన్నతాధికారి ఎస్ఇ రమణ, డిఇ భాస్కర్‌లు

పేదల సేవే పరమార్థమని విద్యుత్తు ఉన్నతాధికారి, సూపరింటెండెంట్ ఇంజనీరు ఎస్ఇ రమణ అన్నారు. గురువారం రైల్వేకోడూరు మండలంలోని విపిఆర్ కండ్రిక పంచాయతి పరిధిలోని సాయి ఈశ్వరమ్మ అనాథ శరణాలయంలో అనాథలకు దాదాపు 32 వేల రూపాయల సరకులను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్తు సిబ్బంది వారి జీతంలో కొంత భాగాన్ని అనాథ సేవలకు కల్పిస్తూ వారికి ఉచిత సరకులను అందజేయడం జరిగినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్తు డిఇ నాగరాజు, చలపతి, ఎడి భరణికృష్ణ, డిఇ చంద్రశేఖర్, రైల్వేకోడూరు ఎస్‌డిఇ భాస్కర్‌రావు, అనాథ శరణాలయ నిర్వాహకురాలు, మాజీ సర్పంచ్ పుష్పలత, ఆయుర్వేధిక డాక్టర్ విజయభ్కార్‌రాజు, మండలంలో పనిచేస్తున న్న విద్యుత్తు సిబ్బంది పాల్గొన్నారు.

# హాఫ్ సెంచరీ దాటిన టమోటా ధరలు

## మార్కెట్‌లో కిలో టమోటా రూ.50

మదనపల్లె, జూన్ 22 ప్రభాతవార్త :



టమోటాకు గత వారంరోజులుగా ధరలు పెరిగాయి. గురువారం మార్కెట్‌యార్డులో కిలో టమోటా రూ.50లు ధర పలికింది. ఒక్కసారిగా ధరలు పెరగడంతో టమోటా రైతులు ఆనందోత్స వాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే ఒక్కసారిగా ధరలు పెరగడం వల్ల టమోటా రైతుల్లో ఎనలేని ఆనందం కలుగుతోంది. దిగుబడి పెరిగినా టమోటాకు బయట ప్రాంతాల్లో డిమాండ్ ఉండడం వల్ల ధరలు పెరిగాయని వ్యాపారస్తులు చెబుతున్నారు. గురువారం మార్కెట్‌యార్డుకు 1401 మెట్రిక్ టన్నుల టమోటాలు వచ్చాయి. టమోటా వ్యాపార లావాదేవీలకు మదనపల్లె మార్కెట్‌యార్డు రాష్ట్రంలోనే పేరుపొందింది. ఇక్కడ నుంచి మహరాష్ట్ర, తమిళనాడు, కేరళ, ఒడిస్సా, తెలంగాణ, రాష్ట్రాలతో పాటు వివిధ పట్టణ ప్రాంతాలకు ఎగుమతి అవుతాయి. టమోటా ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉందని వ్యాపారస్తులు చెబుతున్నారు.

# సీఎంలు.. కేంద్ర మంత్రులుఉన్నా పారిశ్రామికాభివృద్ధి లేదు..!

- ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వృక్ష, ఖనిజ సంపదకు కొదవలేదు - పండ్ల తోటలకు.. ఔషధ మొక్కలకూ ప్రసిద్ధి
- దశాబ్దాలుగా నిమ్మకు నీరెత్తిన చందంగా ప్రజాప్రతినిధులు
- ఉపాధి లేక బానిసలుగా గల్ఫ్ దేశాలకు పయనిస్తున్న నిరుద్యోగులు - అన్నమయ్య జిల్లాలో ఈ దుస్థితి మారేదెన్నడు?

(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)



రాజంపేట అటవీ డివిజన్‌లో ఎర్రచందన వృక్ష సముదాయం, హెక్టార్లల్లో విస్తరించిన మామిడి తోటలు

ఆ జిల్లాలో ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రులుగా పనిచేసిన ప్రజాప్రతినిధులున్నారు. పారిశ్రామికావృద్ధి విషయంలో ఇక్కడి నుండి ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీలకైతే కొదవలేదు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఖనిజ, వృక్ష సంపదకు కొదవలేదు. దేశంలోని నలుమూలలకు నిత్యం ఇక్కడి నుండి వందల లారీల్లో మామిడి, బత్తాయి, నిమ్మ, ఆరటి, బొప్పాయి తదితర వివిధ రకాల కమ్మని పండ్లు రవాణా అవుతుంటాయి. ఈ పండ్ల తోటల ఆధారంగా పలు రకాల పరిశ్రమలు నెలకొల్పేందుకు వీలుంది. అయినా పట్టించుకునే నాధుదే లేరు. ఔషధ మొక్కలు కూడా రాజంపేట అటవీ డివిజన్‌లో విస్తారంగా ఉన్నాయి. నిపుణుల ఆంచనా మేరకు 60కి పైగా ఔషధ మొక్కలు ఈ అటవీ డివిజన్‌లో పుష్కలంగా ఉన్నట్టు తెలిసింది. వీటి ఆధారంగా మందుల పరిశ్రమలు కూడా ఏర్పాటు చేయవచ్చని తెలుస్తున్నా ఎవ్వరికీ పట్టదు. ఇక్కడి ప్రజాప్రతినిధుల్లో చిత్తశుద్ధి లోపించడంతో కట్టు బానిసలుగా కడుపు చేత పట్టుకొని గల్ఫ్ దేశాలకు నిరుద్యోగ యువతతో పాటు, మహిళలు, రైతులు 4 దశాబ్దాలు పైబడి ఉపాధి మృగ్యమై అవకాశాలు వెతుక్కుంటూ వలసలు వెళ్ళక తప్పడం లేదు. అన్నమయ్య జిల్లాలో నెలకొన్న ఈ దుస్థితి మారెడెప్పుడని ఎదురుచూస్తున్న ఇక్కడి ప్రజానీకం ఆశలు దశాబ్దాలుగా ఆడియాశలవుతూనే వస్తున్నాయి. ఇక్కడున్న వనరుల ఆధారంగా పరిశ్రమలను నెలకొల్పి ఉంటే ఇక్కడి ప్రజానీకం ఎదుర్కొంటున్న ఉపాధి సమస్యకు పరిష్కారం లభించి ఉండేది. ఈ జిల్లాలోని రాజంపేట పార్లమెంటు స్థానం నుండి ఎన్నికై కేంద్రంలో ఉక్కు గనులకు, భారీ పరిశ్రమల శాఖలకు మంత్రిగా పనిచేసిన ప్రజాప్రతినిధులుండి కూడా పారిశ్రామికంగా అభివృద్ధి చెందలేదంటే ఎవ్వరూ నమ్మలేని నిజం. ఈ పార్లమెంటు స్థానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన నేతలున్నా ఫలితం శూన్యం. సీఎంలు, కేంద్ర మంత్రులు ఇక్కడివారున్నప్పుడు భారీ పరిశ్రమలు తీసుకొచ్చి ఇక్కడి నిరుద్యోగ సమస్యకు చక్కటి పరిష్కారం చూపుతారని భావించిన ఇక్కడి ప్రజల నమ్మకం వమ్ము అయ్యింది. కనీసం భారీ పరిశ్రమలు తేలేకపోయినా, మంగంపేట వద్ద ఉన్న ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన బరైటీస్ ఖనిజంతో పాటు ముగ్గురాయి, రాజంపేట అటవీ డివిజన్ పరిధిలో విస్తరించి ఉన్న ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఎర్రచందనం వృక్ష సంపద ఆధారంగా పరిశ్రమలు తెచ్చేందుకు వీలున్నా ఆ దిశలో కృషి జరగకపోవడం ఇక్కడి ప్రజల దురదృష్టం. పండ్ల తోటలు, ఖనిజ, వృక్ష సంపద ఆధారంగా జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధిపరిచేందుకు స్థానికంగా ఎన్నో అవకాశాలున్నాయి. ప్రస్తుతం జిల్లాలో వ్యవసాయం కూడా వర్షాధారంపైనే ఆధారపడి ఉంది. కనీసం వర్షాధారంపై ఆధారపడకుండా శాశ్వత సాగునీటి వనరులను రైతుల దరికి చేర్చి ఉంటే కనీసం రైతాంగంతో పాటు వ్యవసాయం గాడిలో పడి కొంతలో కొంతైనా నిరుద్యోగ సమస్యకు పరిష్కారం లభించి ఉండేది. అయితే ఇక్కడ వ్యవసాయం వర్షాధారంపై ఆధారపడడం వల్ల రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కనీసం మొన్నటి వరకూ ఆదుకుంటూ వచ్చిన అన్నమయ య్య, ఫించా ప్రాజెక్టులు కూడా కొట్టుకుపోయి ఉన్న కొంత ఆధారం కూడా రైతులకు లేకుండా పోయింది. కనీసం గాలేరు-నగరి ప్రాజెక్టు పూర్తయ్యితే చాలావరకు రైతులకు వర్షాధారంపై ఆధారపడని పరిస్థితులు నెలకొంటాయి. అయితే గాలేరు-నగరి ప్రాజెక్టు పూర్తి చేసే విషయంలో హామీలకే పరిమితమవుతూ వస్తుంది. ఇకపోతే ఇక్కడి చెయ్యేరు, పెన్నా నదుల్లో కూడా 100 టిఎంసిల వరకు నీటి వనరులున్నాయని నిపుణులు తేల్చినందున ఎత్తిపోతల పథకాలపై దృష్టి పెడితే వర్షాధారంపై ఆధారపడకుండా చాలావరకు రైతుల దరికి సాగునీటిని చేర్చేందుకు వీలవుతుంది. అసలే గాలిలో దీపంలా మారిన వ్యవసాయంతో అల్లాడిపోతున్న దశలో పారిశ్రామికంగా అభివృద్ధి పరిస్తే స్థానిక యువతకు ఉపాధిపరంగా అవకాశాలు చూపినట్లవుతుంది. ఇప్పటికైనా ఇక్కడి ప్రజాప్రతినిధులు ఇక్కడి వనరుల ఆధారంగానైనా పారిశ్రామికంగా అభివృద్ధిపరిచే అంశంపై దృష్టి పెట్టాల్సి ఉంది.

# ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ కోసం మొదలైన భూసేకరణ

## జేసీ ఆదేశాలతో కదిలిన స్థానిక యంత్రాంగం

పీలేరు, జూన్ 22 ప్రభాతవార్తః



ఫుడ్ ప్రాసెసింగ్‌యూనిట్ కొరకు స్థల సర్వేచేస్తున్న రెవెన్యూ అధికారులు

సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పీలేరులో ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్ కోసం స్థల సేకరణ అంశం ఎట్టికేలకు కదిలింది. ఆఅంశంపై తహశీల్దారు ధనుంజయలను జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఆదేశించడంతో స్థల సేకరణ అంశంలో కదలిక ప్రారంభమైంది. తహశీల్దారు ఆదేశాల మేరకు మండలంలోని వేపులబైలు, దొడ్డిపల్లె, ముదుపులవేముల గ్రామ సచివాలయ సర్వేయర్లు వీఆర్వోలు పీలేరు- మదనపల్లె మార్గంలోని ఏపీఐఐసీ లేఅవుట్ లో 30 ఎకరాలను గుర్తించేందుకు గురువారం ఉదయం పనులు ప్రారంభించారు. దీంతో గత కొన్నేల్లుగా కేవలం ఎన్నికల హామీగా మిగిలిపోయిన ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటు దాల్చే అవకాశం కనిపిస్తోంది. పీలేరు ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్కులో వ్యవసాయ అనుబంధ పరిశ్రమల ఏర్పాటు చేస్తామని 2014 నుంచి అనేకమంది రాజకీయ నేతులు పలు మార్లు హామీలు గుప్పించారు. అవేవీ కార్యరూపం దాల్చకపోవడంతో నిరుద్యోగులు దానిపై ఆశలు వదులుకున్నారు. ఈనేపథ్యంలో జిల్లాల విభజన తరువాత ఏర్పాటు చేసిన అన్నమయ్య జిల్లావ్యవసాయ మండలి సభ్యులు ప్రకృతి వ్యవసాయ నిపుణులు బోదేషావలి పలుమార్లు సలహా మండలి అధ్యక్షులు సుకుమార్‌రెడ్డిఓ కలిసి జిల్లా ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. పలుమార్లు ఈఅంశంపై అధికారులను కలిసి వారిని ఒప్పించారు. దీంతో ఏపీఐఐసీ లేఅవుట్ లో పరిశ్రమ ఏర్పాటుకు అనుకూలమైన పరిశ్రమలో గుర్తించాల్సి ందిగా గతంలో జిల్లా కలెక్టర్ పీఎస్ గిరీషా పీలేరు తహశీల్దారు రవిని ఆదేశించారు. భూములను ఇతర అవసరాలకు వినియోగించుకోవడంతో పరిశ్రమ అంశం మరుగున పడిపోయింది. ఎమ్మెల్సీ ఎన్నికల ముందు జరిగిన సలహామండలి సమావేశాల్లో సుకుమార్‌రెడ్డి, బోదేషావలి అప్పటి జేసీ తమీం అన్సారియా కలెక్టర్లపై ఒత్తిడి చేశారు. దీంతో కలెక్టర్ మరోమారు పరిశీలనకు ఉత్తర్వులు జారీచేశారు. ఆయన ఆదేశాల మేరకు జిల్లా ఉద్యానశాఖ అదికారి రవిచంద్ర ఈఏడాది ఏప్రిల్ 12న పీలేరుకు వచ్చి భూముల పరిశీలన పనులను వేగవంతం చేయాలని తహశీల్దారు రవిని కోరారు. అప్పటి నుంచి పెండింగ్‌లో ఉన్న ఈఅంశాన్ని ఈ నెల 19న పీలేరు మండలం తలపుల లోని రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు చేసి మామిడి ఇతర పండ్ల సేకరణ సెంటర్లను జేసీ ఫర్మాన్ అహ్మద్ పరిశీలించారు. ఆసందర్భంలోనూ డీహెచ్ఓ రవిచంద్ర, బోదేషావలి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ భూసేకరణ అంశాన్ని జేసీ దష్టికి తీసుకురావడంతో ఆపనులు సంగతి చూడాలని అక్కడే ఉన్న తహశీల్దారుకు ఆదేశించడంతో సిబ్బందికి ఆపనులను పురమాయించారు. గురువారం ఉదయం నుంచి సొసైటీకి అనుకూలమైన భూములు గుర్తింపు సర్వే పనులును వీఆర్వోలు ప్రారంభించారు. ఈ సందర్భంగా బోదేషావలి మాట్లాడుతూ రాజంపేట పార్లమెంటు పరిధిలో దాదాపు 300 కోట్లతో మామిడి, జామ, దానిమ్మ, బొప్పాయితో పాటు మరికొన్ని ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించిందని అది పీలేరులో కార్యరూపం వెల్లడించారు. భూసేకరణ పూరైన వెంటనే వాటి పనులు ప్రారంభమవుతాయని ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు అయితే ఈప్రాంతంలోని పంటలకు మంచి ధరలు లభించడమే కాకుండా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశలు లభిస్తాయన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే చర్యలు తప్పవు

## త్వరలో అందుబాటులోకి 'ఈ కాప్' వ్యవస్థ

## అందరూ దిశ యాప్ కలిగి ఉండాలి

## చిట్వేలి స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్‌పి ఆర్.గంగాధర్‌రావు

చిట్వేలి, జూన్ 22 ప్రభాతవార్త



స్టషన్ ఆవరణాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ, మీడియాతో మాట్లాడుతున్న ఎస్‌పి గంగాధర్‌రావు

శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని అట్టివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నమయ్య జిల్లా ఎస్‌పి ఆర్.గంగాధర్‌రావు పేర్కొన్నారు. గురువారం చిట్వేలి పోలీసుస్టేషన్‌ను సందర్శించి స్టేషన్ రికార్డులను పరిశీలించారు. మండల పరిధిలోని శాంతిభద్రతలను 120 సంవత్సరాలు చరిత్ర గల పోలీసు స్టేషన్ భవన వివరాలను స్థానిక ఎస్ఐ సుభాస్‌చంద్రబోస్‌ను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల ఇరువర్గాల గొడవలతో పోల్లోపల్లె గ్రామంలో మూతపడ్డ రామాలయాన్ని సందర్శించారు. తదుపరి పాత్రికేయులతో మాట్లాడుతూ ఎర్రచందనం అక్రమ రేషన్ బియ్యం, రవాణా వాటిపై పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని అన్నారు. త్వరలో 'ఈ కాప్' యాప్ అందుబాటులోకి రానున్నది. అందులో రౌడీషీటర్లు, హంతకులు, అనుమానిత వ్యక్తులు సంబంధిత వివరాలు పొందుపరుస్తామని అన్నారు. తద్వారా ప్రతి గ్రామంలోని సమస్యాత్మక ఇబ్బందులను గుర్తించడం, పరిష్కరించడం సులువుగా మారుతుదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దిశ యాప్‌ను అందరూ కలిగి ఉండాలన్నారు. ఇది వ్యక్తిగతంగా నేకాక ఎదుటివారికి ఇబ్బంది కలిగినప్పుడు కూడా ఈ యాప్ ద్వారా ఎవరైనను సమస్యను తెలపవచ్చునని అన్నారు. ఏదైన సంఘటన జరిగినప్పుడు నిందితులను పట్టుకోవడంలో కెమెరాల పాత్ర కీలకమని తెలుపుతూ వ్యాపార సముదాయం ద్వారా కెమెరాల ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. స్వేచ్ఛ అంటూ ఇంటర్నెట్ మాయాజాలంలో పడ్డ యువత పలు వ్యసనాలకు, బానిసలు అవుతున్నారని, పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. స్థానిక స్టేషన్ పరిధిలో ఉన్న సిబ్బంది కొరతను త్వరలో అధికమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట సిఐ నరసింహులు, స్థానిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పసుపు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాల్సిందే

## ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి



రాజంపేట మార్కెట్‌యార్డులో పసుపు శుద్ధి చేస్తున్న దృశ్యాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

రాజంపేట అర్బన్, జూన్ 22 ప్రభాతవార్త

యేడాది అంతా కష్టపడి సాగుచేసిన పంటకు గిట్టుబాటు ధర కల్పించకపోతే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి కూడా ప్రయోజనం ఉండదని పసుపు రైతులకు ఎలాగైనా గిట్టుబాటు ధర దక్కేలా చూడాలని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి కోరారు. గురువారం బోయనపల్లె మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన పసుపు కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పసుపును కేంద్రానికి తీసుకువచ్చిన ప్రస్తుతం ప్రభుత్వం చెల్లిస్తున్న గిట్టుబాటు ధర ఏమాత్రం సరిపోదని ఇలాగైతే తాము పంటపై పెట్టిన పెట్టుబడి కూడా దక్కదని ఆవేదన వ్యక్తం చేశారు. గిట్టుబాటు ధర కల్పించేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోవాలని కోరారు. వెంటనే ఎమ్మెల్యే అక్కడికి వచ్చిన మార్క్‌ఫెడ్ అన్నమయ్యజిల్లా మేనేజర్ టి.త్యాగరాజుతో మాట్లాడారు. అలాగే జిల్లా వ్యవసాయశాఖ అధికారితో సూచించారు. అనంతరం గిట్టుబాటు ధరకు సంబంధించి జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ దృష్టికి మేడా తీసుకువెళ్లారు. గిట్టుబాటు ధర కల్పించేందుకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# చీటీల పేరుతో మోసానికి పాల్పడిన వ్యక్తి అరెస్ట్

## - డిఎస్పీ వంశీధర్ గౌడ్

బద్వేలు, జూన్ 22 ప్రభాతవార్త :



సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పీ వంశీధర్ గౌడ్

పోరుమామిళ్ళ పట్టణంలో చీటీల పేరుతో ఘరానా మోసానికి పాల్పడిన ఓబులేసు అనే వ్యక్తిని గురువారం అరెస్ట్ చేసినట్లు మైదుకూరు డిఎస్పీ వంశీధర్ గౌడ్ పేర్కొన్నారు. బద్వేలు పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో పోరుమామిళ్ళ సీఐ సురేష్ రెడ్డి, కాశినాయన మండల ఎస్ఐ హరి ప్రసాద్‌తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ వంశీధర్ గౌడ్ మాట్లాడుతూ కాశినాయన మండలం కోడిగుడ్లపాడు గ్రామానికి చెందిన ఓబులేసు అనే వ్యక్తి చీటీలు నడుపుతూ కొంత మంది దగ్గరి నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేశాడు. అయితే ఆ వ్యక్తి వద్ద చీటీలు వేసిన 82 మంది ఫిర్యాదు చేయగా రూ.4.47 కోట్లు అప్పు తేలినట్లు బాధితులు సమాచారం ఇచ్చారన్నారు. రంగసముద్రం పరిధిలోని ఓబులేసుకు ఉన్న ఇళ్లు, స్థలాలు, కారు అటాచ్ చేస్తున్నట్లు డిఎస్పీ వెల్లడించారు. ఓబులేసుకు, అతని బినామీలకు ఉన్న స్థలాల వివరాల కోసం బద్వేలు సబ్ రిజిస్ట్రారు కార్యాలయం, తహసీల్దారు కార్యాలయం నుండి సమాచారం కూడా సేకరిస్తున్నామన్నారు. ఇంకా బాధితులు ఎవరైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని డిఎస్పీ సూచించారు.

## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు సీఎం కావాలి

### మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి

వార్త IVవ పేజీలో

# పేదల హృదయాలలో సీఎం జగన్

## ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

రాయచోటి, జూన్ 22 ప్రభాతవార్త్తః



పేద ప్రజల హృదయాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ నిలిచిపోతారని రాయచోటి శాసనసభ్యుడు గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు రాయచోటి పట్టణం పెమ్మాడపల్లి పంచాయతీలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో బడుగు బలహీన వర్గాలకు, పేదలకు పెద్దపీట వేయడం జరిగిందని శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. పెమ్మాడపల్లె గ్రామం లోని గరుగుపల్లె, చిన్న వడ్డెపల్లె, కొత్తపల్లె, పెమ్మాడపల్లె, హరిజన వాడ లలో గడప గడప కు మన ప్రభుత్వంలో మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, ఎంపిపి పల్లపు రాజమ్మ, జెడ్‌పిటిసి వెంకటేశ్వర రెడ్డి, బిసి నేత పల్లపు రమేష్ , ఏపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, ప్రతాప్ రెడ్డి లతో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేయని విధంగా అన్నింటిలో బీసీలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. బిసి లంటే బ్యాక్ వర్డ్ క్యాస్ట్ కాదు బ్యాక్ బోన్ అని ప్రభుత్వం నిరూపించిందన్నారు. వై ఎస్ ఆర్ చేయూత, నేతన్న హస్తం, రజకులు, టైలర్లు, నాయీ బ్రాహ్మణులు, ఆటో వాలా లకు ఆర్థిక సహాయం, బీసీలకు చెందిన విద్యార్థుల తల్లులకు ఆమ్మఒడి తదితర పథకాల ద్వారా సింహభాగం బీసీలు లబ్దిపొంది ఆర్థికంగా అభివృద్ధి చెందేలా సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. జగన్ పాలనలోనే సామాజిక న్యాయం జరుగుతోందన్నారు. 53 కార్పొరేషన్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నాయీ బ్రాహ్మణులకు దేశ చరిత్ర లోనే జగన్ ప్రభుత్వ అరుదైన గుర్తింపు, విలువను ఇచ్చిందన్నారు. మంత్రివర్గం, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నామినేటెడ్ పదవుల్లో ఉన్నవారితో పాటూ వార్డు మెంబర్ల వరకు బీసీ కుటుంబం జన సముద్రంలా ఉందన్నారు.82వేలమంది బీసీలు రాజకీయ సాధికారతతో పదవుల్లో ఉన్నారని, బిసిల హృదయంలో జగన్, జగన్ హృదయంలో బిసి లు ఉన్నారన్నారు. పేదల సొంతింటి కలను సీఎం జగన్ నిజం చేస్తున్నారని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గరుగుపల్లె జగనన్న కాలనీని ఆయన సందర్శించారు. గృహనిర్మాణాలులో వేగం పెంచాలని ఆయన సూచించారు. పట్టణానికి అతిదగ్గరగా ఉన్న ఈ లేఔట్‌లో అన్ని మౌలిక వసతులను కల్పించి ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దు తామన్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జగన్ నాలుగేళ్ళ పాలనలో రాయచోటి నియోజక వర్గ వ్యాప్తంగా సుమారు 20 వేల పక్కా గృహాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. నియోజక వర్గ్యాప్తంగా 93 జగనన్న కాలనీలు నిర్మాణమవు చున్నాయన్నారు. ఎంపిడిఓ మల్ రెడ్డి, తహసీల్దార్ ప్రేమ్ కుమార్, ఆరమాటి గంగిరెడ్డి, కసిరెడ్డి వెంకట నరసింహా రెడ్డి,తిరుపాల్ నాయుడు, దివాన్,పల్లపు శివయ్య, నరసింహులు, భాస్కర్, రా మాంజులు, ఆరమాటి గణేష్ రెడ్డి,రజనీ కాంత్, మడితాటి రెడ్డెయ్య,కోటకొండ పాపయ్య, వెంకట రమణ, ఆరమాటి రాజారెడ్డి,ముదిశెట్టి రామంజులు ,ఆరమాటి విశ్వనాథ, జనార్ధన తదితరులు పాల్గొన్నారు.

# వేసవి తగ్గినా బద్వేలులో నీటి కష్టాలు..?

- నీళ్ల కోసం పరుగులు - పాత బద్వేలుకు త్రాగునీటి సమస్య - నీళ్లు లేక అలమటిస్తున్న పశువులు
- బ్రహ్మంసాగర్ నుండి నీరు సరఫరాలో నిర్లక్ష్యం - పట్టించుకోని అధికారులు

బద్వేలు, జూన్ 22 ప్రభాతవార్త :



మిద్దెలవారిపాలెంలో బోరు ద్వారా నీళ్ల పట్టుకుంటున్న మహిళలు, నీళ్ల కోసం పరుగులు తీస్తున్న మహిళలు.

బద్వేలులో నీటి సమస్యను అధిగమించేందుకు రూ.110 కోట్లు నిధులతో బ్రహ్మంసాగర్ నుండి త్రాగునీటి పథకాన్ని ఏర్పాటుచేసి నీటి సమస్య లేకుండా చేయడం జరిగింది. కానీ రూ.110 కోట్లు పథకానికి అడుగడుగునా తూట్లు పడుతూనే ఉన్నాయి. అప్పుడప్పుడూ పైప్‌లైన్ లీకేజీ కావడం, నీటి సరఫరా అయ్యే బ్రహ్మంసాగర్‌లో మరమ్మత్తులు, పైపులు పగిలిపోవడం ఇలా జరుగుతూ వస్తున్న నేపథ్యంలో అప్పుడప్పుడూ నీటి కష్టాలు ఎదురవుతుండడంతో ప్రజలు మండిపడేవారు. గత కొన్నేళ్లుగా బద్వేలులో ఎలాంటి నీటి కష్టాలు లేకపోయినప్పటికీ ఈ మధ్య కాలంలో అధికారుల నిర్లక్ష్యం, అలసత్వం వలన మరళా నీటి కష్టాలు మొదలయ్యాయి. అంత వేసవిలో కూడా నీటి కష్టాలు లేకపోయినప్పటికీ వర్షాలు వస్తున్న నేపథ్యంలో ఇప్పుడు బద్వేలులో నీటి కష్టాలు మొదలవుతున్నట్లు స్పష్టంగా కనపడుతుంది. బ్రహ్మంసాగర్ ద్వారా బద్వేలులో ఉండే ట్యాంకులకు నీటిని సరఫరా చేసే విషయంలో నిర్లక్ష్యం జరుగుతున్నట్లు కొట్టొచ్చినట్లు కనపడుతుంది. 9 ట్యాంకులకు నీటిని సరఫరా చేయవలసి ఉంది. వీటిలో మంగల వీధి, పాత మున్సిపల్ ఆఫీసు, గాంధీ నగర్, మార్తోమా నగర్, వల్లెరవారిపల్లె, చెన్నంపల్లె, సుందరయ్య కాలనీ, భావనారాయణ నగర్, సురేంద్ర నగర్ ప్రాంతాలలో ఉండే ట్యాంకులకు నీటిని సరఫరా చేస్తారు. వీటి ద్వారా ఆయా ప్రాంతాలలోని ప్రజలకు ప్రతి రోజూ నీరు ఇచ్చేవారు. కానీ ఈ మధ్య కాలంలో పాత బద్వేలు పరిధిలోని కోట వీధి, మిద్దెలవారిపాలెం, మంగల వీధి, అబ్బురాతి వీధి, గూడెం, రఘునాథపురం, శీలంవారిపల్లె, దూదేకుల వీధి, ఉప్పర వీధి, రాజుగారి వీధి, బ్రాహ్మణ వీధి ఇలా పాత బజారులోని అనేక ప్రాంతాలకు మూడు రోజులకు ఒకసారి నీటిని వదులుతామని అధికారులు తేల్చి చెప్పారు. సురేంద్ర నగర్ లాంటి ప్రాంతాలు ఈ మధ్య కాలంలో గుడిసెలు, చిన్న చిన్న నివాసాలు ఏర్పరుచుకున్న ఆ ప్రాంతానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమావేశాలు ఏర్పాటు చేసి నీటిని వదలాలని నిర్ణయించారు. కొన్నేళ్లుగా పాత బద్వేలులో నీటి కష్టాలు లేకపోయినా చేతి పంపుల ద్వారా, బోర్ల ద్వారా సమస్యను పరిష్కరించే వారు. ఇప్పుడు చేతి పంపులు పనిచేయడం లేదు, ఉన్న బోర్లు తొలగించేశారు. వేలాది మంది ప్రజలు నీళ్ల కోసం అవస్థలు పడడమే కాకుండా ఈ ప్రాంతాలలో ఉండే పశువుల పరిస్థితి మరీ దయనీయంగా మారింది. మూడు రోజులకు ఒకసారి నీరు వదులుతామంటే మనిషి ఏదో విధంగా నీరు తాగి ఉండవచ్చు. నీరు లేకపోతే పశువులు ఏ విధంగా ఉంటాయో అధికారులే తేల్చి చెప్పాలని ఈ ప్రాంతంలో ఉండే ప్రజలు మండి పడుతున్నారు. పాత బద్వేలు అంతా వ్యవసాయంపై ఆధారపడి జీవించే కుటుంబాలు, నిత్యం నీటి అవసరాలు ఎక్కువగా ఉంటాయి. ఇలాంటి ప్రాంతాలలో మూడు రోజులకు ఒకసారు నీరు వదలాలని ఎలా నిర్ణయిస్తారంటూ మండి పడుతున్నారు. ఇలా అయితే ఇళ్ల దగ్గరికి పన్నుల కోసం కూడా రాలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోజు మార్చి రోజు నీరు వదిలినా ఇబ్బంది ఉండదు కానీ మూడు రోజులకు ఒకసారి నీరు వదులుతామనడం దయనీయం అన్నారు. అధికారులు బ్రహ్మంసాగర్ నుండి నీటిని సరఫరా చేయడంలో, అక్కడ మరమ్మత్తులు చేపట్టడంలో నిర్లక్ష్యం వహించడం, చిన్న చిన్న అవసరాలకు కూడా డబ్బులు వెచ్చించలేని పరిస్థితిలో ఉండడంతో ఈ కష్టాలు మొదలవుతున్నాయని తెలుస్తుంది. నీటి విషయంలో నిర్లక్ష్యం చేస్తే ప్రజల ఆగ్రహానికి గురవుతారని ప్రజలు అంటున్నారు. ఇప్పటికే నీళ్ల సరైన సమయానికి రాక, వదిలినా కొద్ది సేపు మాత్రమే నీళ్ల రావడంతో పాటు, వేసవిలో కూడా నీటి కష్టాలు లేకున్నా శీతాకాలం వస్తున్నా ఇటువంటి సమయంలో నీటి కష్టాలు ఏమిటని ప్రజలు మండిపడుతున్నారు.

## భారీఎత్తున అక్రమ రేషన్ బియ్యం తరలిస్తుండగా స్వాధీనం

IVలో

# అమృత్ నిధులతో పెండింగ్ సమ్మర్‌స్టోరేజ్ పనులు

## మదనపల్లెలో శాశ్వత నీటి ఎద్దడి నివారణకు చర్యలు

## పబ్లిక్‌హెల్త్ ఎస్‌ఈలు శ్రీనాథ్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి

**మదనపల్లె, జూన్ 22 ప్రభాతవార్త :**



అమృత్ పేజ్-2 కింద మంజూరైన రూ.17కోట్లతో పెండింగ్‌లో ఉన్న సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకుల నిర్మాణ పనులు పూర్తి చేయనున్నట్లు నెల్లూరు, అనంతపురం పబ్లిక్‌హెల్త్ ఎస్‌ఈలు శ్రీనాథ్‌రెడ్డి, గోపాల్‌రెడ్డిలు తెలిపారు. గురువారం పట్టణ సమీపంలోని చిప్పిలి, గుంటివారిపల్లెల వద్ద పెండింగ్‌లో ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లెలో శాశ్వత నీటి ఎద్దడి నివారణకు గతంలో రెండు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. అయితే నిధులు కొరత వల్ల నిర్మాణ పనులు పెండింగ్ పడ్డాయన్నారు. అమృత్ నిధులతో పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయనున్నట్లు తెలిపారు. పనుల వేగవంతానికి ప్రతిపాదనలు కూడా సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ రెండు ట్యాంకుల నిర్మాణ పనులు పూర్తి అయితే పట్టణంలో నీటి కొరతే ఉండదన్నారు. ఈట్యాంకులకు సంబంధించి నీటిశుద్ధిచేసే ప్లాంట్లు కూడా గతంలోనే పూర్తి అయ్యాయన్నారు. పనులు కూడా నాణ్యతగా చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం పట్టణంలోని వివిధ వాటర్ ట్యాంకులను పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ ప్రమీలతో కలసి నీటి ఎద్దడి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. వీరి వెంట పబ్లిక్‌హెల్త్ ఈఈలు చంద్రశేఖర్‌రెడ్డి, పుష్పగిరినాయక్, మున్సిపల్ డిఈలు బండపల్లి శిరీష, సతీష్, ఏఈలు ఆంజినేయులు, స్నేహలతలు పాల్గొన్నారు.

# మార్కెట్‌లో జాక్‌పాట్ విదానాన్ని రద్దు చేయాలి

**మదనపల్లె, జూన్ 22 ప్రభాతవార్త :**



మదనపల్లె టమోటా మార్కెట్ యార్డులో జాక్‌పాట్ విధానాన్ని రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్.నరసింహులు, రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రంగారెడ్డిలు తెలిపారు. గురువారం మార్కెట్ కమిటీ సెక్రటరీకి జాక్‌పాట్ విదానం రద్దు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మార్కెట్‌లో 10శాతం కమీషన్ రద్దు చేసి 4శాతం మాత్రమే తీసుకోవాలన్నారు. రైతులకు మౌళిక వసతులు కల్పించాలని కోరారు. మార్కెట్‌లో పారిశుద్యం సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్రిష్ణప్ప, సాంబశివ పాల్గొన్నారు.

# కేధారీనాథ్‌లో టిడిపి నాయకులు పూజలు

**మదనపల్లె, జూన్ 22 ప్రభాతవార్త :**



ప్రముఖ్య పుణ్యక్షేత్రాలైన కేధారీ నాథ్, భద్రీనాథ్, గంగోత్రి, యమునోద్రిల లో మదనపల్లె టిడిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు డిఆర్.తులసీప్రసాద్ పూజలు నిర్వహించారు. కుటుంబసభ్యులతో కలసి పుణ్యక్షేత్రాలు దర్శించి పూజలు చేయడం జరిగింది. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపొంది. మళ్ళీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు గెలిపొందాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. కేధారీనాథ్‌లో ప్రధాన అర్చకులు శివలింగ స్వామిని కలసి పూజలు చేయడం జరిగిందన్నారు. శివలింగస్వామి చంద్రబాబు నాయుడుకు రుద్రాక్ష మాల ఇవ్వడం జరిగిందన్నారు.

# అయోమయంలో నూతన ఫించన్ దారులు

## ఎన్‌క్వైయిరికి కూడా రాని వాలంటీర్లు

**మదనపల్లె, జూన్ 22 ప్రభాతవార్త:**

వైఎస్ఆర్ పెన్షన్ కానుకను నూతనంగా అందుకునే వారు ఆయోమయంలో పడి ఆందోళన చెందుతున్నారు. ప్రతి ఆరునెలలకు ఒక్కసారి పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్న వైఎస్ఆర్ పెన్షన్ గత డిసెంబర్, జనవరి నెలలో ఫించన్‌కోసం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకొన్న వయోవృద్దులు, వికలాంగులు, వివిధ రకాల పెన్షన్ దారులు ఆంధోళన చెందుతున్నారు. జనవరి నెలలో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకొన్న వారికి జూన్‌నెలలో ఇవ్వాల్సిన పెన్షన్ ఇవ్వకపోగా జూన్‌నెల ముగుస్తున్నా కనీసం అర్జీదారులు ఉన్నారా లేరా అని ఎన్‌క్వైయిరికి కూడా వాలంటీర్లు రాకపోవడంపై అందోళన చెందున్నట్లు తెలిపారు. జూలైనెలలో అయినా నూతన ఫించన్లు మంజూరు అయిన వారికి పెన్షన్ కానుకను ఇవ్వాల్సిందిగా పలువురు అర్జీదారులు కోరుతున్నారు.

# రామసముద్రంలో ఒంటె





**రామసముద్రం, జూన్ 22 ప్రభాతవార్త :**

రామసముద్రం మండల కేంద్రంలో ఈనెల 29న బక్రీద్ పండగ సందర్భంగా ముస్లిం సోదరులు ఒంటె తెప్పించారు. ఈ ఒంటెను చూసేందుకు పిల్లలు, వృద్దులు సందడి చేసి ఆనందపడుతున్నారు. బక్రీదుకు పెద్దవి పొట్టేలు, మేక పోతులు కొనుగోలు చేశారు. రూ.40వేలతో ఒక మేకపోతును ముస్లిం సోదరుడు కొనుగోలు చేశాడు.

# చలో చిత్తూరుకు బయలుదేరిన ఎమ్మార్పీఎస్

**రామసముద్రం, జూన్ 22 ప్రభాతవార్త :**



మండలం నుంచి చిత్తూరులో గురువారం అంబేద్కర్ భవన్‌లో జరిగిన ఎమ్మార్పీఎస్ నాయకులు సదస్సుకు మండల నాయకులు బయలుదేరారు. జులై 3వారంలో హైదరాబాద్‌లో భారీ మహా సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సదస్సుకు నాయకులు, కార్యకర్తలను సమాయత్తం చేయడానికి జరిగిన సదస్సుకు మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు రాజేష్; ఉపాధ్యక్షులు గంగాధర్, ఎంఎస్‌పి మండల ఇన్‌చార్జ్ కొండప్ప, విశ్వనాథ్, గుండ్లపల్లి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి..

**కడప వైద్యవిభాగం, జూన్ 22, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏఐసీసీ మెంబర్ బండి జకరయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎ.సత్తార్‌లు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి జిల్లాలోని సమన్వయక కమిటీ సభ్యులు సమావేశాలు జరుగుతా యన్నారు. అందులో భాగంగా ఈనెల 24 నుంచి కడప జిల్లా సమన్వయ కమిటీ సభ్యుల సమావేశం కడప పార్టీ కార్యాలయంలో జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, ఏఐసీసీ సెక్రటరీ సీడీ మయప్పన్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతం, రాష్ట్ర మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి తదితరులు హాజరవుతారన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెరుగైన ఫలితాలు సాధించడానికి చర్చలు జరుగుతాయని పని విభజన కూడా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దండి రత్నం పాల్గొన్నారు.

# వామ్మో...జూన్ అంటే హడల్

## ఫీజులు, ఇతర ఖర్చులపై తల్లిదండ్రులకు భారం





**మదనపల్లె, జూన్ 22 ప్రభాతవార్త:**

జూన్ మాసం అంటేనే ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు ఓ రకమైన భయాందోళన కలిగిస్తొంది. ఈనెల మొత్తం ఎలాంటి టెన్షన్ లేకుండా సాఫీగా జరిగిపోవాలని భావిస్తారు. ప్రైవేటు స్కూల్స్, కళాశాలలో విద్యార్థులను చేర్పించే తల్లి దండ్రులు ఆందోళనకు గురవుతారు. ఏడాదిలో ఈ జూన్ నెలకు మాత్రం ప్రత్యేకత ఉంటుంది. ప్రతి పాఠశాల వేసవి సెలవులు కాగానే పాఠశాలలు, కళాశాలలు ప్రారంభిస్తారు. ప్రారంభం కాగానే విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజులు గురించి ఆలోచిస్తారు. ప్లేస్కూల్‌నుంచి కళాశాల వరకు ఇప్పుడున్న ఫీజులను తలచుకుంటేనే గుండె జల్లుమంటుంది. కార్పోరేట్ స్కూల్ నుంచి సాధారణ ఇంగ్లీష్‌మీడియం స్కూల్, కళాశాల వరకు ఫీజులు భారీ మొత్తంలో వసూలుచేస్తున్నారు. కార్పోరేట్ స్కూలులో ప్లేస్కూల్‌లో చేర్పించాలన్నా ఏడాదికి రూ.20వేలనుంచి రూ.లక్ష వరకు అవుతుంది. కార్పోరేట్ కళాశాలలు, ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలలు అయితే లక్షల్లో ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. ఫీజులతో పాటు పిల్లలకు అవసరమైన బుక్స్, బట్టలు, స్టేషనరీ, ఇతర ఖర్చులకు మరో రూ.30వేలు వరకు ఖర్చు అవుతుంది. హాస్టల్‌లో చదివే విద్యార్థులకు మరింత అధనం ఖర్చు అవుతుంది. ఇలా ప్రతి విషయంలోనూ విద్యార్థుల అవసరాలకు తగ్గట్లు డబ్బులు వెదజల్లే అవకాశం ఉంటుంది. ఇప్పుడున్న పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థిని బాగా చదివించాలన్న తల్లిదండ్రుల కోరిక తగ్గట్టు వారు చదివే పాఠశాలలను ఎంపిక చేస్తారు. ప్రైవేటు పాఠశాల్లో చేర్పించే తల్లిదండ్రుల పరిస్థితి ఇలా ఉంటే ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చేర్పించే తల్లి దండ్రులు కూడా వారి స్థాయికి తగ్గట్టు డబ్బులు ఖర్చు అయ్యే అవకాశం ఉంది. వీరికికూడా ఒక్కో విద్యార్థిని, విద్యార్థులను ప్రాథమిక, హైస్కూల్, కళాశాలల్లో చేర్పించాలంటే రూ.30వేలకు పైగా ఖర్చు అవుతుంది. ఆర్థికంగా బాగున్నవారికి ఇదేమి పెద్ద భారం కానుంది. అయితే ఆర్థికంగా వెనుకబడినవారికి జూన్ మాసం అంటేనే ఉలిక్కిపడుతారు. జూన్‌లో ఫీజులు, ఇతర ఖర్చులను భరించాలంటే ఫీవర్ వచ్చే పరిస్థితి. ఎలా ఈ నెల గడుస్తుందోనన్న భయంతో ఉంటున్నారు.

# సర్పంచ్ చొరవతో తీరిన పారిశుద్ధ్య సమస్యలు

**కలికిరి, జూన్ 22, ప్రభాతవార్త:**



కలికిరి పంచాయతీ సర్పంచ్ ఆర్.ప్రతాప్‌కుమార్‌రెడ్డి చొరవతో కలికిరి ప్రభు త్వ బాలికల ఉన్నత పాఠశాలలో పారిశుద్ధ్య సమస్య పరిష్కారమైంది. పాఠశాల ఆవరణలో మురుగునీరు, చెత్త చేరడంతో దోమలకు నిలయంగా మారి విద్యార్థులకు ఇబ్బందికరంగా మారింది. ఈ సమస్యను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆంజమ్మ సర్పంచ్ దృష్టికి తీసుకురావడం జరిగింది. వెంటనే స్పందించిన సర్పంచ్ కార్మికులతో పాఠశాల ఆవరణాన్ని శుభ్రపరిచి మురుగునీరు తొలగించి సమస్యను పరిష్కరించారు. దీంతో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# వైభవంగా నల్లగంగమ్మ జాతర

**కలికిరి, జూన్ 22, ప్రభాతవార్త:**



మండలంలోని మర్రికుంటపల్లె పంచా యతీ పాత హరిజనవాడలో బుధవారం రాత్రి, గురువారం నల్లగంగమ్మ జాతర వైభవంగా జరిగింది. జాతర సందర్భంగా అమ్మవారిని గ్రామ పెద్దలు ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారిని పంచాయతీ పురవీధులలో, పూల పల్లకిలో ఊరేగించారు. అనంతరం మహిళా భక్తులు చిల్లు బోనాలతో ఆలయానికి చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమం స్థానిక సర్పంచ్ అమ్మిటిరెడ్డిరామ్ గ్రామ పెద్దలు, ఎ.రామకృష్ణ, ఎం.సహదేవ, సి.గుంటెయ్య, ఎ.రమణ, రెడ్డయ్య, నరసింహులు, కె.శ్రీనివాసులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రతి వాలంటీర్ సైనికుడిలా ప్రజా సేవలో

## ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి

**పెద్దతిప్ప సముద్రం జూన్ 22, ప్రభాతవార్త**



గ్రామ వార్డు సచివాలయాల వ్యవస్థ ద్వారా ఏర్పాటైన వాలంటీర్ల ప్రజలకు సేవ చేయడంలో ప్రతి వాలంటరీ ఒక సేనుకుడై పని చేస్తున్నారని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి తో పాటు వైసీపీ ప్రజా ప్రతినిధులు. అధికారులు. సచివా లయాల సిబ్బంది. వాలంటీర్లతో గురువారం పిటిఎం గ్రామంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి . ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా వాల్ ఇంటర్ల సేవలను ప్రోత్సహిస్తూ వారిని అభినందిస్తూ మండలంలో ఉన్న గ్రామ వార్డు సచివాలయాల వాలంటీర్లకు దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి సచివాలయాల వ్యవస్థను నెలకొల్పి ప్రజలకు సేవ చేసే సదాఅవకాశాన్ని ఎంతోమంది యువతకు కల్పించాలని ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను ప్రజల గడపకు నేరుగా చేరుతున్నాయని వివరించారు. సమావేశంలో ఎంపీపీ జి .మొహమ్మద్. జడ్పిటిసి ఉంగరాల శివన్న. స్థానిక సర్పంచ్ తమ శంకర్. సచివాలయాల మండల కన్వీనర్ డ్రిప్ రమణ. జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి సభ్యులు రవికుమార్ రెడ్డి.లు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహణ గురించి ప్రసంగించారు. వైసీపీ నాయకులు రియాసత్ అలీఖాన్ .వైస్ ఎంపీపీ శోభా శంకర్. సర్పంచులు సుబ్బిరెడ్డి. అనసూయ మంజునాథ రెడ్డి. భాగ్యమ్మ నారాయణరెడ్డి.పూల గిరీష్. భాస్కర్ నాయుడు. రహమతుల్లా. ఉప సర్పంచ్ మధుకర్ రెడ్డి. ఎంపీడీవో గిరిధర్ రెడ్డి. ఏవో ప్రేమలత. హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు .ట్రాన్స్కో ఏఈ ఉత్తన్న. ఆర్డబ్ల్యూఎస్ మెకానిక్ చంద్ర. ప్రత్యేక ఆహ్వానితులు సుబ్బిరం. ఎంపీటీసీలు కార్య చంద్ర. ఉత్తన్న. వాటర్ షెడ్ చైర్మన్లు రఘునాథ్ రెడ్డి. శ్రీనివాసులు రెడ్డి. వైసిపి నాయకులు కుంచె శ్రీనివాసులు. సాదిక్ భాష. వెంకట్ రెడ్డి .సికిందర్. నక్క మహేష్ ఆమంచి శ్రీనివాసులు. కోఆప్షన్ సభ్యులు ఖాదరవల్లి. జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు కె.వి రమణ. స్కూల్ కమిటీ చైర్మన్ మహబూబ్ బాషా. గ్రామ వాలంటీర్లు. సచివాలయాల సిబ్బంది. వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయ స్కూలు బస్సులు పునరుద్దరించాలి

## – ఆర్టీసీ ఆర్ఎంకు వినతిపత్రం సమర్పించిన కొండా సుబ్బయ్య

**కడప వైద్యవిభాగం, జూన్ 22, ప్రభాతవార్త:**



కడప కేంద్రీయ విద్యాలయ స్కూలు బస్సులు పునరుద్దరించాలని ఆర్టీసీ ఆర్ఎంకు బుధవారం టీడీపీ కడప సిటీ ఉపాధ్యక్షుడు కొండా సుబ్బయ్య వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప కేంద్రీయ విద్యాలయ స్కూలు పున: ప్రారంభం అయి 5 రోజులు అవుతున్నా ఇంత వరకు విద్యార్థులకు బస్సు పాసులు ఇవ్వకపోవడం చాలా దారుణమన్నారు. ప్రతి సంవత్సరం విద్యార్థుల బస్సు పాసులు ముందే ఇచ్చి బస్సులు పంపేవారని ఈసారి అలా కాకుండా బస్సులు పంపి రూ.60 వసూలు చేయడం దారుణమని దయ ఉంచి యథా ప్రకారం బస్సులు నడపాలని కోరారు. అందుకు ఆర్ఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ స్టేట్ బీసీ సెల్ కార్యదర్శి కోయిలకుంట శ్రీనివాసులు, డివిజన్ ఇన్‌ఛార్జిలు బండి జయశంకర్, 47వ డివిజన్ కొండ్రెడ్డి జనార్ధన్‌రెడ్డి, షేక్ ఆదిల్, షేక్ ఆరీఫ్, షేక్ ఇజాజ్ పాల్గొన్నారు.

# అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య

**ఖాజీపేట జూన్ 22, ప్రభాతవార్త**



అప్పుల బాధతో యువ రైతు ఆత్మ హత్య చేసుకున్న సంఘటన ఖాజీపేట మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది స్థానిక ఖాజీపేట మండలంలోని అగ్రహారం గ్రామంలో మామిళ్ల నాగరాజు అనే రైతు తనకున్న ఒకటిన్నర ఎకరా పొలంలోనూ ఇంకో నాలుగు ఎకరాలు కౌలుకు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తూ ఉన్నాడు. ఎక్కువగా పత్తి మిరప పంటలను సాగు చేసే వాడు అకాల వర్షాలతోనూ గిట్టుబాటు ధరం లేకపోవడం వలన వ్యవసా యంలో పూర్తిగా నష్టపోయాడు దాదాపుగా ఆరు లక్షల రూపాయలు నష్టం వాటిల్లి అప్పుల పాలు అయ్యాడు అప్పులు తీర్చే మార్గం కానరాక అప్పుల వాళ్లకు సమాధానం చెప్పుకోలేక ఇంటిలో ఉన్న గ్లైసిల్ గడ్డి మందును తాగి అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. కుటుంబ సభ్యులు హుటాహుటిన కడపకు తీసుకెళ్లగా మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు వెళ్లమని వైద్యులు సూచిం చారు కర్నూల్‌లో ఒక ప్రైవేటు ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ బుధ వారం మృతి చెందాడు. మృతునికి భార్య ఇరువురు ఆడ పిల్లలు ఒక మగ పిల్లాడు అనారోగ్యంతో మంచాన ఉన్న నాన్న ఉన్నారు. గ్రామంలో అందరికి చేదోడు వాదోడుగా ఉంటూ తన రెక్కల కష్టం పైన వ్యవసాయం చేసుకుంటూ జీవనాన్ని సాగిస్తున్న ఒక యువ రైతు అప్పుల బాధతో మరణించడం గ్రామస్తులను కలిచివేసింది ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాల్సిందిగా కోరుతున్నారు.

# నవోదయలో సత్తా చాటిన పూజిత

**బి.కొత్తకోట, జూన్ 22, ప్రభాతవార్త:**



బి.కొత్తకోట మండలం నుంచి నవో దయ ప్రవేశ పరీక్షలో ఓ మధ్య తరగతి రైతు బిడ్డ తన సత్తా చాటి నవోదయకు ఎంపికై మండలం నుంచి ప్రశంసలు అందుకుంది. బి.కొత్తకోట మండలం బాలసానిపల్లెకు చెందిన మధ్యతరగతి రైతు మురళీమోహన్, సునీతల కుమార్తె గత నెలలో బి.కొత్తకోటలో నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో పూజిత నవోదయకు ఎంపికైంది. పూజిత ఎంపికపై మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, బాలసానిపల్లె గ్రామ స్థులు హర్షం వ్యక్తం చేస్తూ పూజితను ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తెచ్చి ఉన్నత స్థాయికి చేరాలని స్థానిక అధికారులు కోరుతున్నారు. చైతన్య చిల్డ్రన్స్ అకాడమీ స్కూల్ నందు చదువుతూ నవోదయకు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని అలాగే బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కరస్పాండెంట్ కేశవరెడ్డి కోరారు.

# ఓటర్ల జాబితాను సరి చేయండి..

**బి.కొత్తకోట, జూన్ 22, ప్రభాతవార్త:**



బి.కొత్తకోట మండలంలోని ఓటర్ల జాబితాను తప్పు ఒప్పులు లేకుండా సరి చేయాలని తెదేపా నాయకులు తహసీల్దారుకు ఫిర్యాదు చేశారు. గురువారం మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ ఆదేశాల మేరకు బి.కొత్తకోట మండలం తెదేపా నాయకులు మూకుమ్మడిగా తహసీల్దారు కార్యాలయం చేసుకొని బి.కొత్తకోట నగర పంచాయతీలోని ఓటరు జాబితాలో తప్పులను, చిరునామా మార్పు లను సరిచేయాలని తహసీల్దారుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దారును తెదేపా తరుపున ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గం పోల్ కోఆర్డినేటర్ కుడుము శ్రీని వాసులు, మండల ప్రధాన కార్యదర్శి దేవరింటి కుమార్, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎండీ మస్తాన్, మాజీ ఉపసర్పంచ్ సమీవుల్లా, ఎగ్జిక్యూటీవ్ మెంబర్ సుకుమార్, కుడుమ రంజిత్‌కుమార్, బండి రమణ, గట్టు వెంకట్ నారాయణ, ఎస్సీ సెల్ సూరి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉయ్యాల మారపరెడ్డి చిరస్మరణీయుడు : రాజశేఖర్

**బి.కొత్తకోట, జూన్ 22, ప్రభాతవార్త:**



అన్నమయ్య జిల్లా స్థానిక మండలం నవాబుకోట గ్రామం బెట్టకొండకు చెందిన ఉయ్యాల రాజారెడ్డి తండ్రి ఉయ్యాల మారపరెడ్డి చేసిన సేవలు మరుగు రాని వని ఆయన చేసిన ప్రజాహిత కార్యక్రమాలతో ప్రజల్లో చిరస్మం ణీయుడుగా నిలిచారని యంగ్ ఇండియా ఫౌండేషన్ సేవా సమితి అధ్యక్షులు రాజశేఖర్ కొని యాడారు. గురువారం ఉయ్యాల మారపరెడ్డి తృతీయ వర్ధంతి బెంగళూరు గార్డెన్ సిటీ ఆశ్రమంలో అభం శుభం తెలియని చిన్నారుల మధ్య వైభవంగా జరి గింది. ఈ సందర్భంగా బెంగళూరు గార్డెన్ సిటీ ఆశ్రమంలోని 60 మంది పిల్లలకు యంగ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిఠాయిలు, పాలు బిస్కెట్లు, పండ్ల రసాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఉయ్యాల మారపరెడ్డి సమాజ సేవకు ముందుండి ప్రజల సమస్యలపై అనుకూ లంగా స్పందించి తన జీవితాన్ని వారికే అంకితమైన ఘనత దక్కించుకున్నట్లు తెలిపారు.

# బెస్తల జీవితాలతో చెలగాటమాడుతున్న సీఎం

## – మత్స్య శాఖ కార్యాలయం వద్ద నిరసనలో యాటగిరి రాంప్రసాద్

**కడప వైద్యవిభాగం, జూన్ 22, ప్రభాతవార్త:**



బెస్తల సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టి అమలు చేసిన పథకాలను జగన్ సర్కార్ రద్దు చేసి మత్స్యకారుల జీవనోపాధిపై ఉక్కు పాదం మోపిందని బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్ అన్నారు. ఉన్న పథకాలు లేక కొత్తవి రాక మత్స్యకారుల జీవనం అతలా కుతలంగా మారిం దన్నారు. పలు సమస్యలపై గురువారం మత్స్యశాఖ కార్యాలయం వరకు బెస్తలు ర్యాలీ నిర్వహించి బైఠాయించి నిరసన తెలిపారు. సహకార సంఘాల సభ్యులు ఇంటి నిర్మాణాల కోసం ప్రభుత్వ ఆర్థిక సహకారంతో పాటు మత్స్యశాఖ అదనంగా రూ.37,500 ఇచ్చే వారన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మత్స్య కారులకు మాజీ మంత్రి కొల్లు రవవీంద్ర కృషితో 50 సంవత్సరాలకే పెన్షన్ అందించిన ఘనత చంద్రబాబుదే అన్నారు. కాగా జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ పథకాలను ఊచకోత కోసి మత్స్య సహకార సంఘాలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా బెస్తలు ఏకమై ప్రభుత్వానికి బుద్ధి వచ్చేలా మత్స్యశాఖ రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అనం తరం జిల్లా మత్స్య శాఖాధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సభ్యులు మల్లె వెంకట సుబ్బయ్య, జిల్లా కన్వీనర్ వై.శ్రీనివాసులు, ఆర్‌సీపీ నాయకులు చేపల సుబ్బరాయుడు, బెస్త నేతలు పోలి సాయి, ఆవుల వెంకటేష్, పిల్లి సూరి, వర్దిబోయిన రాము, చక్రి, రెడ్డయ్య, రమణ, సుగ్రీవ, గడ్డం శీను, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మంగంపేట దళితులకు ఏపీఎండీసీలో ఉద్యోగ అవకాశాలు ఉండవా..

**-స్థానికులకు మొండి చేయి - స్థానికేతరులకే అందలం**

**- మేము చేసిన పాపమా లేక మాకు శాపమా - దళిత గ్రామాల ప్రజల మొర..**

**ఓబులవారిపల్లె, జూన్ 22, ప్రభాతవార్త:**

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మంగంపేట ఏపీఎండీసీలో స్థానికంగా 200 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలోనే నివసిస్తూ ఉద్యోగ అర్హతకు సర్వహక్కులు పొందిన మాకు ఏపీఎండీసీ సంస్థలో ఉద్యోగ అవకాశాలు ఉండవా అని దళితులు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా మంగంపేటలో పుట్టడం శాపమా లేక మేము చేసిన పాపమా అంటూ దళిత ప్రజలు, పేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ పరపతి అధికార పరపతి స్థానిక అధికారుల అండ దండలు ఉన్న స్థానికేతరులకు వందల సంఖ్యలో ఏపీఎండీసీ సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పించి నిబంధనలకు నీళ్లు వదిలి అడ్డగోలుగా ఉద్యోగాలు పొందారనే విమర్శలు లేకపోలేదు. అంతేకాకుండా కొందరికి ఒక్కొక్క ఇంట్లోనే 2, 3 ఉద్యోగాలు రావడం మరింత విమర్శలకు తావిస్తోంది. అంతేకాకుండా అన్ని ఉన్నా ఇంకో ఉద్యోగం కావాలని విజయవాడ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని బలంగా విమర్శలు ఉన్నాయి. ఇల్లు, భూములు కోల్పోయి సర్వహక్కులు ఉన్న మంగంపేట భూ నిర్వాసితులకు ఏపీఎండీసీలో ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంగంపేట పునరావాస గ్రామస్థులు ఏపీఎండీసీ ఉన్నతాధికారులను, రాజకీయ నాయకులను కోరుతున్నారు.

# క్రిస్టియన్లకు ప్రత్యేక కార్పొరేషన్

## నారా లోకేష్ హామీ

**కడప వైద్యవిభాగం, జూన్ 22, ప్రభాతవార్త:**



రాష్ట్రంలో క్రిస్టియన్ల సంక్షేమం, అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ హామీ ఇవ్వడం హర్షదాయకమని టీడీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంపీ సురేష్ హర్షం వ్యక్తం చేశారు. పాదయాత్ర సందర్భంగా వివిధ జిల్లాల్లో క్రిస్టియన్లు ఇచ్చిన వినతుల మేరకు ఉమ్మడి జిల్లా నెల్లూరు జిల్లా వెంకటగిరిలో యువగళం పాదయాత్ర సందర్భంగా ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేసి ప్రకటించడం పట్ల రాష్ట్రంలోని క్రిస్టియన్ల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో సురేష్ మాట్లాడుతూ క్రిస్టియన్లకు కార్పొరేషన్ ఏర్పాటుతో పాటు నిధులు కేటాయిం చడంతో పాటు స్మశాన వాటికలకు స్థలాలు, చర్చిలకు స్థలాలు, పాస్టర్లకు గృహ నిర్మాణం, పాస్టర్లకు ప్రత్యేక గుర్తింపు కార్డులు, పాస్టర్లకు వివాహ రిజిస్ట్రేషన్ సులభతరం, క్రిస్టియన్ భవన్ నిర్మాణాలకు చర్యలు తీసుకుంటామని ప్రకటించడం హర్షదాయకమన్నారు. క్రిస్టియన్ల సంక్షేమం అభివృద్ధి తెదేపాతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, పార్లమెంటు మీడియా కోఆర్డినే టర్ జనార్ధన్, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జియావుద్దీన్, వడ్డెర సంఘం రాష్ట్ర నాయకుడు వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

# ఏపీ మోడల్ స్కూల్లో 7, 8, 9 తరగతిలో ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం..

**లక్కిరెడ్డిపల్లె, జూన్ 22, ప్రభాతవార్త:**

లక్కిరెడ్డిపల్లె ఏపీ మోడల్ స్కూల్లో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన 7, 8, 9 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్‌రెడ్డి తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈనెల 28వ తేదీ లోగా ఏపీ మోడల్ స్కూల్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆదార్‌కార్డు జిరాక్స్, తగు సర్టిఫికెట్లతో పాఠశాలలో దరఖాస్తు చేసుకో వచ్చన్నారు. పరీక్ష నిర్వహించి విద్యార్థులను మెరిట్ ద్వారా ప్రవేశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.

# చిరుధాన్యాల శిక్షణ రైతులకు ఉపయోగం

## విస్తరణ విద్యా సంస్థ శిక్షణ కార్యక్రమ నిర్వాహకులు చంద్రశేఖర్

**జమ్మలమడుగు, జూన్ 22, ప్రభాతవార్త:**



ముద్దనూరు మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి 5 రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా హైదరాబాదులోని రాజేంద్రనగర్‌లో ఉన్న విస్తరణ విద్యా సంస్థ (ఈఈఐ)లో 3వ రోజు గురువారం శిక్షణ కార్యక్రమంలో పాల్గొని శిక్షణ కార్యక్రమ నిర్వాహకులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అభయ్ తంగ్దే, ఫుడ్ సేఫ్టీ స్టాండర్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, డిప్యూటీ డైరెక్టర్ శిక్షణలో పాల్గొన్న దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయాధికారులకు ఆహార ఉత్పాదక సంస్థ నెలకొల్పు టకు కావాల్సిన డాక్యుమెంటేషన్ రిజిస్ట్రేషన్ చేసే విధానం గ్రేడింగ్ చేసే విధానం, ప్యాకింగ్ తయారు చేసిన ఉత్పత్తులు మార్కెటింగ్ చేయుటకు లైసెన్సు పొందే విధానం గురించి క్షుణ్ణంగా విశదీకరించారు. తదు పరి డాక్టరు ఎ.పోషాద్రి, ఎస్ఎంఎస్ కృషి విజ్ఞాన కేంద్రం, ఆదిలాబాదు వారి శిక్షణ పొందుతున్న వ్యవసాయ ఉద్యాన శాఖాధికారులకు చిరుధాన్యాలు, పప్పు ధాన్యాలు పండ్ల ఉత్పత్తులకు సంబంధించి పంట కోత సమయంలో పాటించాల్సిన నియమ నిబంధనలు ప్యాకింగ్ సమయంలో లేబిలింగ్, మార్కె టింగ్ చేయుటకు లైసెన్సు పొందే విధానం, నిల్వ చేసే సమయంలో పాటిం చాల్సిన పద్ధతులు గురించి వివరించారు. కార్యక్రమంలో ఏపీ, కర్ణాటక, తమిళ నాడు, ఒరిస్సా రాష్ట్రాల అధికారులు ఈఈఐ సిబ్బంది, రవీంద్రారెడ్డి, శ్యాం పాల్గొన్నారు.

# వివాదాలకు కేంద్ర బిందువు ఆ హాస్టల్

**ఖాజీపేట జూన్ 22, ప్రభాతవార్త**




సీఎం జగన్ మోహన్ రెడ్డి సొంత జిల్లా కడప జిల్లాలోని ఖాజీపేట మండలంలో దారుణమైన ఘటన చోటుచేసుకుంది. ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నందు బుధవారం నాడు హాస్టల్ వార్డెన్ పిల్లలను హాస్టల్లోకి అనుమతించ కుండా గేటు బయట నిలబెట్టారు.. దిక్కుతోచని విద్యార్థులు తమ తల్లిదండ్రులకి ఫోన్ ద్వారా సమాచారం అందించగా తల్లిదండ్రులు హాస్టల్ వార్డెన్ కి ఫోన్ చేయగా తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డాడు సదరు వార్డెన్. తల్లిదండ్రులు వెంటనే అక్కడికి చేరుకోగా అసభ్యకరమైన పదజాలాలను వాడుతూ తాను బాధ్యత వహించాల్సిన ఉద్యోగిని అన్న విషయం మర్చిపోయి తల్లిదండ్రులతో చాలా అమర్యాదకరంగా మాట్లాడుతూ నానా దుర్భాషలాడాడు. గతంలో కూడా విద్యార్థులను గాలికి వదిలేసి ఒక విద్యార్థి మృతికి కారణమైనటువంటి సదరు వార్డెన్ ఉన్నతాధికారిని, స్థానిక కులసంఘాల నేతల అండదండలతో తప్పు ఒకరిది శిక్ష మరొకరికి అన్న విధంగా వేరే వార్డెన్‌ను బలి చేసి ఈయన బయటపడ్డాడని విద్యార్థి సంఘాలు మండిపడ్డాయి. సదరు హాస్టల్ వార్డెన్ విద్యార్థుల పట్ల విద్యార్థుల తల్లిదండ్రుల పట్ల అనుచితంగా ప్రవర్తించడం చాలా దారుణమని తల్లిదండ్రులు వాపోతున్నారు. మీరు ఎన్నైనా చేసుకోండి మేం మాత్రం మారము మేము ఇలానే ఉంటాము మా నడవడిక మారదు మా తీరు మారదు అన్న విధంగా ఈ వార్డెన్ ప్రవర్తన ఉందని ఈ వార్డెన్ ను ఉన్నత అధికారిని కాపాడటంతో పాటు ఆయన ఏం చేసినా నేనున్నాను అంటూ సెటిల్మెంట్ దోరణి చేస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రాజశేఖర్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డాడు. ఉన్నతాధికారులు ఇలాంటి బాధ్యతరాహిత్యంగా ఉన్న ఉద్యోగులను శిక్షించాలని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు కోరుకుంటున్నారు.

# విచారణ పేరుతో హింసించడం చట్ట విరుద్ధం

## మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి

**ప్రొద్దుటూరు, జూన్ 22, ప్రభాతవార్త**



విచారణ పేరుతో పోలీసులు విచక్షణారహితంగా హింసించడం చట్ట విరుద్ధమని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు గురువారం తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజు పాలెం మండలం గాదె గూడూరు గ్రామంలో ఒక వృద్ధురాలు గాయాలతో అనుమానాస్పదంగా మృతి చందనంతో రాజుపాలెం పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారన్నారు. ఈ విచారణలో భాగంగా అనుమానితునిగా వెంగలాయపల్లెకు చెందిన ఓబులేసును తీసుకు వచ్చి విచక్షణా రహితంగా పోలీసులు హింసించడం దుర్మార్గమైన చర్యగా ఆయన అభిప్రాయ పడ్డారు. పోలీసుల చేతిలో చావు దెబ్బలు తిన్న ఓబులేసు అనారోగ్యానికి గురి కావడం తో చికిత్స నిమిత్తమై ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రిలో చేర్పించా రన్నారు. కానీ ఓబులేసు ఆరోగ్యం మెరుగు పడకపోవడంతో మేల్కొన్న పోలీసులు స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందించారన్నారు. ఇంత దారుణంగా అన్యాయంగా పోలీసులు విచారణ పేరుతో విచక్షణారహితంగా హింసించినా పోలీసు ఉన్నత అధికారిని ఎందుకు చర్యలు చేపట్టలేదని ప్రశ్నించారు. ప్రొద్దుటూరు సబ్‌డివిజన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు విచ్చల విడిగా కొనసాగు తున్నా పట్టించుకోకుండా శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసు డివిజనల్ అధికారి విఫలం చెందిందన్నారు. పొద్దుటూరు డివిజన్‌కి ఐఏఎస్ స్థాయి అధికారి వచ్చిందని పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపు తుందని పట్టణాన్ని ప్రశాంతంగా ఉంచుతుందన్న ప్రజల ఆశలు నిరాశగా మిగిలిందన్నారు. ఇక నైనా ప్రొద్దుటూరు నియోజకవర్గంలో శాంతిభద్రతలకు విగాథం కలగ కుండా పోలీసు అధికారిని పర్యవేక్షించాలని కోరారు. పోలీసులు హింసించడం వల్ల అనారోగ్యానికి గురైన ఓబులేసు నిరు పేదవాడని అతని చికిత్సకయ్యే ఖర్చులు పోలీసులు భరించి ఓబులేసు ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

